ప్రజల మాట ప్రగతి బాట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

## బీఆర్ఎస్ సర్కారునే గెలిపించండి

• రైతుజన బాంధవుడు సీఎం కేసీఆర్ • బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రచారం



షాపూర్‌నగర్ రైతుబజార్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ



గాజులరామారం డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, బీఆర్ఎస్ శ్రేణులు

దుండిగల్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ రైతుజన బాంధవుడని, మూడోసారి ఆయన్ను ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని రైతుబజార్‌లో గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూరగాయల వ్యాపారులు, కొనుగోలుదారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరింపజేసి, బీడువారిన భూములను సస్యశ్యామలం చేసిన మహనుభావుడు సీఎం కేసీఆర్ అన్నారు. షాపూర్‌నగర్ రైతుబజారు అభివృద్ధికి రూ.2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే షెడ్లు, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులను మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని మరొక్కసారి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు మధుమోహన్,సిద్దిఖ్‌తో పాటు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డి నగర్ ఫేజ్-1,2తో పాటు పోచమ్మబస్తీ, కట్టమైసమ్మబస్తీ, బతుకమ్మ బండ, నర్సింహబస్తీ, యండమూరి ఎన్‌క్లేవ్, గాజులరామారం విలేజ్, జీవీ భవానీనగర్‌ల్లో కార్పొరేటర్ రావుల శేషగిరిరావుతో కలిసి కేపీ వివేకానందర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు నాగేశ్, అరుణ్, కిరణ్, వంశీ, రమేశ్, నర్సింహ, రుతిక్, వెంకటేశ్, పునీత్‌తో పాటు సుమారు 50మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, నాయకులు బాల్‌రాజు, సంధ్యారెడ్డి, మల్లేశ్, అబిద్, మంజుల కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం జీడిమెట్లలోని హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,సీఐటీయూ జిల్లా నాయకులు లక్ష్మణ్, హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దుండిగల్ మున్సిపాలిటీ సొరగూడెం, డీ.పోచంపల్లి, 9,10వ వార్డు శ్రీరాంనగర్, 12వ వార్డు రాజుకాలనీల్లో ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే ప్రచారానికి స్థానికుల నుంచి విశేషస్పందన లభించింది.



డీ.పోచంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

## కేపీ వివేకానంద్‌కు ఆర్యవైశ్య సంఘం మద్దతు



తీర్మానపత్రాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

జీడిమెట్ల, నవంబర్ 23 : బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా గురువారం సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం తీర్మాన ప్రతిని ఎమ్మెల్యే వివేకానంద్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, సీనియర్ నాయకులు ఎంఎస్ వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటరత్నం, అనోక్, ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం కాలనీ అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు, సభ్యులు నవీన్‌కుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన ఒరిస్సా యువజనులు

బీఆర్ఎస్ సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఒరిస్సా యువజన సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో వారికి కేపీ వివేకానంద్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. సీనియర్ నాయకుడు బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన దివ్యాంగులు, వృద్ధులు



కుత్బుల్లాపూర్‌లో ఎన్నికల అధికారుల సమక్షంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగులు, వృద్ధులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్‌లో రెండు రోజులపాటు ఇంటి వద్ద నుంచే దివ్యాంగులు, వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం 456 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వీరిలో 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు 290 మంది, దివ్యాంగులు 166 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మొత్తం 476 మందికి ఫారం 12డి అందించగా 456 మంది ఓటు వేశారు. మిగిలిన 20 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. కాగా అధికారుల సమక్షంలోనే వృద్ధులు, దివ్యాంగులు గోప్యంగా తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

### డీఆర్సీ సెంటర్‌లో ఈవీఎంల పరిశీలన

అల్వాల్ లయోల కళాశాల కుత్బుల్లాపూర్ డీఆర్సీ సెంటర్‌లో గురువారం ఎన్నికల పరిశీలకులు అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలు, వీవీప్యాడ్‌లను పరిశీలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సైదులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

• మరొకరికి తీవ్ర గాయాలు

జీడిమెట్ల, నవంబర్ 23 : కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. జీడిమెట్ల సీఐ ఎం.పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్‌కు చెందిన బలరాం కుమారుడు నవనాథ్ (17), సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన రవి కుమారుడు తుషార్(18) ఇద్దరూ స్నేహితులు. వీరు 22న స్నేహితుడి పుట్టిన రోజు ఉందని ఇంట్లో చెప్పి వెళ్లారు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు తుషార్ ద్విచక్రవాహనం నడుపుతుండగా నవనాథ్ వెనుక కూర్చున్నాడు. ఇద్దరూ కలిసి షాపూర్‌నగర్ నుంచి చింతల్ మీదుగా బాలానగర్ వైపు వేగంగా వెళ్తున్నారు. చింతల్ రిడ్జ్ టవర్‌కు చేరుకోగానే అక్కడే యూ టర్న్ చేసుకుంటున్న కారుకు బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తుషార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నవనాథ్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం అతడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తుషార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవఖానాకు తరలించారు. నవనాథ్ తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ప్రచారం



నిజాంపేట్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, తదితరులు



సూర్యవంశీ ఆరెకటిక కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్,నవంబర్ 23 : బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మూడోసారి గెలిపించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, పార్టీ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్‌తో కలిసి మేయర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజాంపేట్ పురవీధుల్లో ఇంటింటికీ తిరిగి వివేకానంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు తెలుపుతూ గురువారం నిజాంపేట్ పాస్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్ పాల్గొన్నారు. చింతల్ డివిజన్ పరిధిఎన్ఎల్‌బీనగర్,వల్లభాయ్‌పటేల్ నగర్‌ల్లో కార్పొరేటర్ మహ్మద్ రషీదబేగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రోడామిస్త్రీనగర్ ఏ,బీ బ్లాక్‌ల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మక్సూద్అలీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో గురువారం సాయంత్రం సూర్యవంశీ ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో సంఘం నేతలు అశోక్, మనోజ్‌కుమార్, సుభాష్, మోహన్,రాము, రాంజీ, నరేష్, రాంబాబు, ఆదినారాయణ, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DIST, AT MEDCHAL**
**O.S.NO. 553 OF 2023**

Between:
**1. SYED OSMAN,** S/o Late Syed Yousuf, aged about 62 years, Occu: Govt Employee (Retd.), resident of D-57, B. Block, Govt Quaters, Andhra Colony, Malakpet, Hyderabad-500036, Telangana.
**2. AMTUL FIRDOUSE KAUSAR,** D/o Syed Osman, aged about 33 years, Occu: House-hold, resident of H.No. 49-95, Near Padma Temple, Cherukupally Colony, Chintal Hdyerabad-500054, Telangana
**3. SYED ABDUL MANNAN,** S/o Syed Osman, aged about 31 years, Occu: Pvt. Employee, resident of D-57, B. Block, Govt Quaters, Andhra Colony, Malakpet, Hyderabad-500036, Telangana.
...Plaintiffs

AND

1. The Manager, IDFC First Bank Begumpet Branch, Door No. 1/10/63/1/1, Ground Floor, Veer Chambers, Chikoti Gardens, Opp: Shoppers stop, Begumpet, **HDYERABAD**-500016.
2. The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist., Telangana
3. All Concerned
...Defendants

To
All Concerned

**NOTICE**

The plaintiffs have filed a Suit being O.S.No. 553 of 2023, on the file of the Hon'ble Prl. Junior Civil Judge-cum-VII Addl. Metropolitan Magistrate, Medchal Malkajgiri Dist., at Medchal for grant of Legal Heirs / Succession certificate of Late Shagera Sulthana @ Shakira Sultana @ Shaikra Sultana in respect of House bearing No.49-95, admesuring 75.77 Sq. Yards or 63.34 Sq Mtrs, with a plinth area of 387.5 Sq. Ft., situated at Cherukupally Colony, Quthbullapur Village and Mandal Municipality, Medchal and Malkajgiri Dist., under the Registration Sub-District Medchal and bounded by North: Neighbors House, South: 18' Wide Road, West: House No.49-96, East: Open Place

The said case is posted to 06-12-2023 at 10:30 a.m. for appearance. Therefore, in this connection if any body / bodies are having any objections or claims to grant said Certificate infavour of plaintiffs shall appear before the above Hon'ble Court on the afore said date and time along with relevant documents. Thereafter, no claims will be entertained and matter will be decided according to law.

**(BY ORDER OF THE COURT)**
**M/S Y.SRINIVASA CHARY M.Surya Prkash Rao Y.Surya Theja**
Advocates
#16-2-835/A/10, Near Masjid Quadaria, Saidabad, Hyderabad-59,
**T.S. 040-24063635 (C): 099480-91919**